## అధ్యాయము 22

# అబ్రాహాము యొక్క విశ్వాసమునకు పరీక్ష

22వ అధ్యాయములో తెలుపబడిన ప్రధాన కథనము పాతనిబంధనలో ప్రాచుర్యము పొందిన ఉత్తమమైన వాటిలో ఒకటి. అయితే, ఇది పాఠకులు అర్థం చేసుకొనుటకు అతి క్లిష్టమైన వాటిలో ఒకటి. అబ్రాహాము చివరికి దీర్ఘకాలముగా ఎదురుచూస్తున్న వాగ్దాన పుత్రుడు, ఇస్సాకును పొందుకొనెను. తరువాత, ఒక విశ్వాస పరీక్షలో, వానిని తనకు తిరిగి ఇవ్వాలని దేవుడు కోరాడు. అబ్రాహాము పరీక్షలో గెలిచెను, మరియు కుర్రవాని జీవితమును తియ్యకుండునట్లు దేవుడు అడ్డుపడెను (22:1–14). అబ్రాహాము అనేకమైన వారసులతో ఆశీర్వదించబడును అను వాగ్దానం యొక్క పునరుద్ధరణతో (22:15–19) మరియు తన సహోదరుడు నాహోరు సంతానము (22:20–24) గూర్చి గమనికను తెలుపుచూ ఈ అధ్యాయము ముగుస్తుంది.

### అబ్రాహాము యొక్క విశ్వాస్యత (22:1–14)

#### ఇస్సాకు బలిఅర్పణకు పిలుపు (22:1–8)

**[1]ఆ సంగతులు జరిగినతరువాత దేవుడు అబ్రాహామును పరిశోధించెను. ఎట్లనగా ఆయన–అబ్రాహామా, అని పిలువగా అతడు–చిత్తము ప్రభువా అనెను.**
**[2]అప్పుడాయన–నీకు ఒక్కడైయున్న నీ కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసుకొని మోరియా దేశమునకు వెళ్లి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒక దానిమీద దహనబలిగా అతని నర్పించుమని చెప్పెను.**
**[3]తెల్లవారినప్పుడు అబ్రాహాము లేచి తన గాడిదకు గంత కట్టి తన పనివారిలో ఇద్దరిని తన కుమారుడగు ఇస్సాకును వెంటబెట్టుకొని దహనబలి కొరకు కట్టెలు చీల్చి, లేచి దేవుడు తనతో చెప్పిన చోటికి వెళ్లెను. [4]మూడవ నాడు అబ్రాహాము**

**కన్నులెత్తి దూరమునుండి ఆ చోటు చూచి [5]తన పనివారితో–మీరు గాడిదతో ఇక్కడనే ఉండుడి; నేనును ఈ చిన్నవాడును అక్కడికి వెళ్లి (దేవునికి) మ్రొక్కి మరలా మీయొద్దకు వచ్చెదమని చెప్పి [6]దహనబలికి కట్టెలు తీసుకుని తన కుమారుడగు ఇస్సాకు మీద పెట్టి తనచేతితో నిప్పును కత్తిని పట్టుకొని పోయెను. వారిద్దరు కూడి వెళ్లుచుండగా [7]ఇస్సాకు తన తండ్రియైన అబ్రాహాముతో–నా తండ్రీ అని పిలిచెను; అందుకతడు–ఏమి నా కుమారుడా అనెను. అప్పుడతడు–నిప్పును కట్టెలును ఉన్నవిగాని దహనబలికి గొఱ్ఱెపిల్ల ఏది అని అడుగగా [8]అబ్రాహాము–నాకుమారుడా, దేవుడే దహనబలికి గొఱ్ఱెపిల్లను చూచుకొను నని చెప్పెను.**

దేవుడు నరబలి ఇమ్మని అబ్రాహాముకు ఆదేశించుట అను ఆలోచన ఒక సమకాలీన పాఠకునికి అసహ్యమైనదిగా ఉంటుంది. ఒక సక్రమమైన వారసుని కొరకు చాలాకాలము వేచియున్న తరువాత విశ్వాస వీరునికి అటువంటి పనిని చేయమనడము చాలా కౄరమైనదిగా అనిపిస్తుంది. ఒక మంచి దేవుడు, ఇద్దరు వయస్సునిండిన మనుష్యుల జీవితాలలో జోక్యం చేసుకొని మరియు గర్భముఇచ్చుట మరియు ఇస్సాకు పుట్టుక ద్వారా నిరీక్షణనిచ్చి, పితరుని ఆ వాగ్దాన బిడ్డను చంపమని ఎలా అడుగుతాడు?

అదే సమయంలో, ఏవిధమైన సంకోచము లేదా ప్రశ్నలు లేకుండా దేవుని యొక్క ఆదేశమునకు కట్టుబడి అబ్రాహాము త్వరగా తన కుమారుని అర్పించుటకు ఎలా వెళ్లెను? తాను ఇస్సాకును ఎక్కువగా ప్రేమించినప్పుడు, అతను సొదొమ గొమొఱ్ఱాలో లోతు మరియు ఇతరులు కొరకు చేసిన విధముగా, అతని జీవితం కొరకు తాను ఎందుకు మనవి చేయలేదు? ఇవి క్లిష్టమైన ప్రశ్నలు, మరియు వాక్యము వీటికి సమాధానము అందించడం లేదు. అయితే, ఈ కథనము ఒక పరిష్కారమును సూచించుటలేదు, మరియు ఈవిధమైన వాక్యభాగాలు వ్యక్తులను పరీక్షించే దేవునిగా వర్ణిస్తాయి లేదా ఇశ్రాయేలు దేశము కొన్ని దురభిప్రాయాలు లేకుండా చేస్తుంది. అలాగే, క్రొత్త నిబంధన దేవుడు మరియు అబ్రాహామును గూర్చి కొన్ని తప్పుడు ఆలోచనలను తొలగించుటకు సహాయాన్నిస్తుంది.

**వచనము 1**. అధ్యాయము ప్రారంభములో క్రింది పరిచయం ఉంటుంది: **ఆ సంగతులు జరిగినతరువాత.** ముందు అధ్యాయములో వివరించిన సంఘటనల తరువాత ఇప్పటివరకు ఎంతకాలమైనదో, మనకు చెప్పలేదు; కానీ ఇస్సాకు పుట్టిన తరువాతనుండి మరియు అబీమెలెకుతో సమావేశము వరకు సుదీర్ఘకాలం గడిచి ఉండవచ్చు. ఈ సమయానికి ఇస్సాకు కనీసం ఒక యువకుడు; మరియు దేవుడు అబ్రాహాముతో కొంతకాలంగా మాట్లాడకపోయినప్పటికినీ, వెంటనే దేవునికి తన యొక్క స్పందన: **చిత్తము ప్రభువా.**

ఈ వివరణ ఆజ్ఞ యొక్క ఉద్దేశమును తెలుపుతుంది: **దేవుడు అబ్రాహామును**

**పరిశోధించెను.** ఆ ప్రకటన కొన్నిసార్లు క్లిష్టమైనదిగా ఉంది. ఎందుకటే KJV హెబ్రీ పథమైన נָסָה (*nasah*)ని, ఈ వచనములో మరియు అంతటా, "శోధన"గా అనువదించినది. ఈ వర్ణన మొదటిగా దేవుడు అబ్రాహాము పాపము చేయుటకు ప్రలోభపెట్టుచున్నట్టు చూపుచునప్పటికీ, దేవుడు ఎన్నడునూ మనుష్యుని పాపమునకు ప్రలోభపెట్టలేదని బైబిలు స్పష్టముగా తెలుపుతుంది (యాకోబు 1:13). అబ్రాహామును దేవుడు పరీక్షించిన దానికి ఉపయోగించిన అదే హెబ్రీ మూలపదము అనేకసార్లు పరీక్ష లేదా తన ప్రజలను పరీక్షించుటకు చేసేందుకు ఉపయోగించబడినది (నిర్గమ. 15:25; 16:4; 20:20; ద్వితీ. 8:16; 13:3; న్యాయాధి. 2:22; 3:1, 4).

రాజు హిజ్కియా కథనములో ఈ పరీక్షకు ఒక సాధ్యమైన కారణము ఇవ్వబడినది: "అతని శోధించి, అతని హృదయములోని ఉద్దేశమంతయు తెలుసుకొనవలెనని దేవుడతనిని విడిచిపెట్టెను" (2 దిన. 32:31; ద్వితీ. 8:2; కీర్తనలు 26:2 చూడండి). పరీక్షించుట ద్వారా, తన ప్రజల నిజమైన ఉద్దేశాలు మరియు ప్రేరేపణలను దేవుడు బహిర్గతం చేస్తాడు. ఆ ప్రక్రియ ద్వారా,[1] స్వభావలక్షణాలు మరియు గుణముల యొక్క అభివృద్ధిని ఆయన వారిలో ఆశించెను, ముఖ్యముగా లోతైన విశ్వాసము. అబ్రాహాము విషయములో, ఇన్ని సంవత్సరముల తరువాత, పితరుని యొక్క విశ్వాసము మరియు స్వభావము ఈ అంతిమ పరీక్షలో నిలుస్తుందో లేదో ప్రభువు చూడాలనుకొనెను. తన సొంత చిత్తము కంటె దేవుని చిత్తముకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడానికి తన మానవ జ్ఞానము, ఇస్సాకు పట్ల తన లోతైన ప్రేమ మరియు తన కుమారుని భవిష్యత్తు కొరకు తాను కలిగియున్న కలలను ప్రక్కన పెడతాడా? ఇస్సాకును నరబలిగా అర్పించేందుకు అతడు దేవున్ని తగినంతగా విశ్వసించాడా (హెబ్రీ. 11:17–19)?

**వచనము 2.** అబ్రాహామునకు ఇవ్వబడిన దైవాజ్ఞ హేతుబద్ధమైన అవగాహనను వ్యతిరేకిస్తుంది. వారు సాధారణము నుండి నిర్దిష్టత వైపు పయనించుచుండగా బలపడిన ఇస్సాకును గూర్చిన మూడు ఆవశ్యకమైన మూడు సూచనలతో ఇది ఆరంభమయ్యింది: **నీకు ఒక్కడైయున్న నీ కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును.**

హెబ్రీ పథం יָחִיד (*yachid*, "ఒకే") అక్షరాలా "ఒకేఒక్క, ఒంటరి" ఒక విధముగా "ఏకైక మరియు అమూల్యమైన"[2] అని అర్థము. *yachid*నకు సమాన గ్రీకు పదము μονογενής (*monogenēs*), హెబ్రీ. వ్రాసిన పత్రిక 11:17లో ఇస్సాకును సూచించుటకు వాడిన పదము. ఆ వాక్యములో, NASB ఈ పదమును "ఏకైక కుమారుడు"గా అనువదించినది. అయితే, ఈ అనువాదము తప్పు, లాటిన్ వల్గేటు (క్రీ.శ. 395)లో జెరోముతో ఈ తర్జుమా మొదలైనది, మరియు తరువాత KJV (క్రీ.శ. 1611) అనువాదకులు దీనిని స్వీకరించారు. అక్షరాలా ఇస్సాకును "ఏకైక కుమారుడు" అనడము సమంజసము కాదు,

అబ్రాహాముకు ఇద్దరు కుమారులు: ఇష్మాయేలు మరియు ఇస్సాకు. దానికి బదులుగా, తల్లిదండ్రులకు వయస్సు దాటిన తరువాత వాగ్దాన పుత్రునిగా జన్మించిన వాడు ఇస్సాకు "మాత్రమే, ఏకైక కుమారుడు."[3] గనుక తన జననము ఒక అద్భుతం.

దేవుడు దైవాజ్ఞను కొనసాగిస్తూ, ఆయన అబ్రాహామును ఆదేశించెను, **మోరియా దేశమునకు వెళ్లి, అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒక దానిమీద దహనబలిగా అతని** [ఇస్సాకును] **నర్పించుమని చెప్పెను.** "మోరియా దేశము" అను పదము బైబిలులో మరెక్కడా కనిపించదు. పాత నిబంధనలో మోరియా అను పదమునకు గల ఇతర సూచన మాత్రము 2 దిన. 3:1, "సొలొమోను యెరూషలేములో తన తండ్రియైన దావీదునకు యెహోవా ప్రత్యక్షమైనప్పుడు మోరియా పర్వతము నందు యెహోవాకు ఒక మందిరము కట్టనారంభించెను" అని తెలుపుచున్నది. స్పష్టంగా, తరువాత కాలములో, "మోరియా" అను పేరు సాధారణ ప్రదేశము కంటే, ఒక ప్రత్యేకమైన పర్వతము "యెహోవా పర్వతము" (22:14)గా అన్వయించబడినది. ఇస్సాకు యొక్క బలి జరిగిన ప్రదేశము అని నమ్మి ఇశ్రాయేలీయులు యెరూషలేములో ఒక నిర్దిష్ట ప్రదేశానికి "మోరియా పర్వతము" అను పేరు పెట్టారు. ఆ ప్రదేశములో, దావీదు దేవునికి బలియాగామును అర్పించెను (2 సమూ. 24:16–25; 1 దిన. 21:16–26), మరియు సొలొమోను మందిరమును కట్టెను.[4]

ఇస్సాకును "దహన బలిగా అర్పించుము" (עֹלָה, *'olah*) అని అబ్రాహామునకు యిచ్చిన దైవికమైన ఆదేశములో దేవుని ఆజ్ఞలోని కాఠిన్యమును చూడగలము. అబ్రాహాముకు దేవుడిచ్చిన ఆజ్ఞలోని ఇబ్బంది, తాను ఇస్సాకును "దహన బలి"గా (עֹלָה, *'olah*) అర్పించాలి అనే దైవిక ఉపదేశములో ఉంది. తరువాత ఇశ్రాయేలీయుల చట్టము *'olah* అనునది పూర్తిగా బలిపీఠము మీద ఆహుతియైన బలియాగముగా (జంతు చర్మముతో తప్ప) అర్పించునదిగా నియమించెను.[5] ఇది దేవునికి ఒక ఇష్టమైన సువాసనను ఉత్పత్తి చేస్తుంది (8:21; లేవీ. 1:9). ఎందుకంటే ఆయనకు పూర్తిగా సమర్పించుకొనిన ఒక జీవితాన్ని సూచిస్తుంది. మనుష్యుని బలియాగాలు అనేది యెహోవాకు అసహ్యకరము అను నిజము ఇక్కడ సమస్యగా కనబడుతుంది. తరువాత, అన్యులువలె వారి దేవుళ్లకు ఆరాదించునట్లుగా తన ప్రజలు వారి పిల్లలను బలిఅర్పణగా ఇచ్చుట అను దానిని ఆయన నిషేదించెను (లేవీ. 18:21; 20:1–5; ద్వితీ. 12:31; 18:10).

మనుష్యుని బలులపై దేవుని యొక్క అస్వాహ్యాము గురించి అబ్రాహాముకు ఎంతవరకు తెలుసు? బైబిలు వాక్యముల ద్వారా మనకు సమాచారము ఇవ్వబడలేదు. అయితే, వాగ్దాన పుత్రుడు– ఇస్సాకును తీసుకొని– మరియు అతనిని బలియాగముగా, అర్పించు అను యెహోవా ఆజ్ఞ తన జీవితమును

లోతుగా కదిలించి యుండవచ్చు. ఇది పితరుని యొక్క విశ్వాసమునకు ఉన్నతమైన పరీక్షగా మారింది.

ప్రశ్న దేవుని స్వభావము మరియు లక్షణము గూర్చినది. అబ్రాహాము దేవుని గూర్చి బాగా తెలుసుకున్నాడు, ఈ అన్ని సంవత్సరముల తరువాత, ఆయన నిగూఢమైన ఆశయాలు లేకుండా, మంచివాడు మరియు జాలిగలవాడని తెలుసు. అందువలన, అటువంటి ఆదేశమునకు కారణము అతనికి అర్థము కాకపోయినప్పటికినీ, దేవుడు ఏదో మంచి కోసమే చేస్తాడు అని విశ్వసించి ఉండవచ్చు. ఈ క్షణం వెనుకకు చూస్తూ, ఒకవేళ తన కుమారుని చంపినా, దేవుడతనిని "మరణములోనుండి" తిరిగి లేపునని నమ్మి పితరుడు విశ్వాసముతో అలా చేసాడు అని హెబ్రీ పత్రిక రచయిత చెప్పాడు (హెబ్రీ. 11:19).

**వచనము 3. అబ్రాహాము** ఆ రాత్రి ఏవిధమైన మానసిక పోరాటము అనుభవించాడో, దానిని అతడు పరిష్కరించుకొన్నాడు. **తెల్లవారినప్పుడు అతడు లేచెను** అని వాక్యము తెలుపుతుంది. ఈ పరిభాష దైవాజ్ఞకు పితరుని యొక్క తక్షణ స్పందనను తెలుపుతుంది (19:27; 20:8; 21:14 చూడండి). అతడు దేవుని ఆజ్ఞను అనుసరించుటకు వెనుకడుగేయలేదు. బదులుగా, **తన** (పనివారిలో) **ఇద్దరు, ఒక గాడిద, దహనబలి కొరకు కట్టెలు, మరియు తన కుమారుడగు ఇస్సాకును మూడు దినముల ప్రయాణము** కొరకు అతడు అన్నియు సిద్ధముచేసుకొనెను (22:4).

**వచనము 4**. బెయేర్షెబా నుండి మోరియా పర్వతపు (యెరూషలేము) సాంప్రదాయ స్థలమునకు ప్రయాణము సుమారుగా యాభై మైళ్లు, మరియు అబ్రాహాము యొక్క హృదయము దేవుడతనికి అక్కడ ఏమి చేయమని చెప్పెనో అనుదానిని గూర్చి ఆలోచనలతో ఆ సమయంలో చాలా వేదనతో ఉండి ఉంటుంది: ఇస్సాకును ఒక దహనబలిగా అర్పించుట. **మూడవ దినమున** పితరుడు దూరమునుండి **ఆ చోటు చూచెను**.

**వచనము 5**. అయితే, ఇస్సాకుకు లేదా పనివారికి గాని వారి ప్రయాణము యొక్క నిజమైన ఉద్దేశమును గూర్చి తెలుపలేదు. బదులుగా, **గాడిదతో**, **యువకులను** [అక్కడే] ఉండమని అతడు ఆదేశించెను, తను మరియు ఇస్సాకు మాత్రము దేవుడు వారికి వెళ్లమని చెప్పిన ప్రదేశము వరకూ వారి ప్రయాణము కొనసాగించిరి. ఆ తరువాత అబ్రాహాము, **మేము మ్రొక్కి మరలా మీయొద్దకు వచ్చెదము** అని చెప్పెను. ఈ మాట దేవుని మీద తనకున్న అంతిమ నమ్మకమును చూపిస్తుంది. మరొకవిధంగా—ఎలాగో అతనికి ఖచ్చితముగా తెలియకపోయినా—వారిద్దరూ తిరిగి రావాలని అతడు ఉద్దేశించాడు.

**వచనము 6**. శారీరకంగా మరియు మానసికంగా, వారు ఇద్దరు పనివారిని మరియు గాడిదను వదిలిన తరువాత, ప్రయాణములో ఈ దశ వయస్సు నిండిన పితరునికి మరియు తన కుమారునికి చాలా కష్టతరమైయుంటుంది. వ్రాయబడిన

వాక్యము **దహనబలికి కట్టెలు తీసుకుని తన కుమారుడగు ఇస్సాకు మీద పెట్టెను** అని తెలుపుతుంది. అప్పటికి ఇస్సాకు యువకుడు అయినప్పటికీ, నిస్సందేహంగా దహనబలి కొరకు కావలసినన్ని కట్టెలు మోసుకొని ఆ చివరి పర్వతము వరకు వెళ్లడం శారీరకంగా చాలా కష్టతరమైనది. ఒక ఖండించబడిన నేరస్తుడు భారముగా తన యొక్క సిలువను[6] ఎత్తుకొని మోయుచున్నట్లుగా, ఇస్సాకు తన వెనుక భాగాన భారముగా కట్టెలతో వెళ్లెనని ఒక Jewish midrash చెప్పెను. ఇస్సాకుతో నడుస్తూ వెళ్తుండగా అబ్రాహాము యొక్క హృదయము ఎంత కలత చెందినదో మనము ఊహించుకోగలము. అతడు ఈ ప్రయాణము యొక్క నిజమైన ఉద్దేశము తెలుపుటకు ఎంతో సమయం లేదని తెలుసుకొని, దేవుని యొక్క సూచనను అనుసరించేందుకు తన కుమారునిపై ఉపయోగించవలసిన వాటిని అనగా **తనచేతితో నిప్పును కత్తిని పట్టుకొని పోయెను**.[7]

**వచనము 7**. తండ్రి మరియు కుమారుడు పర్వతము ఎక్కుచుండగా, అబ్రాహాముతో మాట్లాడినప్పుడు **ఇస్సాకు** ఒక ఇబ్బందికరమైన నిశబ్దాన్ని విచ్చిన్నం చేసాడు. ఒక బలిపీఠం మీద ఒక జంతువును బలిగా దహించుటకు కావలసిన అన్ని వస్తువులు ఉన్నవని అతడు గుర్తించెను; కానీ, **దహనబలికి గొఱ్ఱెపిల్ల ఏది?** అని అతడు అడిగెను. ఆ బాలుడు తన తండ్రిని పూర్తిగా నమ్ముచున్నాడని కనబడుతుంది; కాని బలి అర్పించుటకు జంతువు ఏమీ లేకుండుటచేత అతడు కలవరపడ్డాడు. పితరుడు తన కుమారుడు ఊహాత్మకంగా ఉండుట చూసి చీవాట్లు పెట్టలేదు; అంతేగాక, ఈ సంభాషణ వారిరువురి మధ్యలో ఉన్న లోతైన ప్రేమను మరియు గౌరవమును ఉదహరిస్తుంది. ఇస్సాకు అతనిని **నా తండ్రీ** అని పలికెను; మరియు అబ్రాహాము ప్రేమతో **నా కుమారుడా** అని అతనికి ఉత్తరమిచ్చెను.

**వచనము 8**. పితరుడు ఇస్సాకు యొక్క ప్రశ్నకు కలత చెందుట గాని లేదా అతడికి కఠినముగా సమాదానమిచ్చాడు అనుటకు ఏ విధమైన సుచనా మనము చూడము. అతడు కశ్చితముగా ఆ విధమైన ప్రశ్న వస్తుందని అనుకొనెను, మరియు తన స్పందన **నాకుమారుడా, దేవుడే దహనబలికి గొఱ్ఱెపిల్లను చూచుకొనునని** చెప్పెను. మరొక మాటలో, బలికి ఆరాధికుడు పశువును సమకూర్చు సాధారణ బలి అర్పణకు భిన్నంగా, దేవుడు బలిఅర్పణకు గొఱ్ఱెపిల్ల దయచేయునని అబ్రాహాము ఇస్సాకుకు హామీ ఇచ్చెను.

## ఇస్సాకు యొక్క అర్పణ (22:9–14)

**9ఆలాగు వారిద్దరు కూడి వెళ్లి దేవుడు అతనితో చెప్పినచోటికి వచ్చినప్పుడు అబ్రాహాము అక్కడ బలిపీఠటమును కట్టి కట్టెలు చక్కగా పేర్చి తన కుమారుడగు ఇస్సాకును బంధించి ఆ పీఠటముపైనున్న కట్టెలమీద ఉంచెను. 10అప్పుడు**

**అబ్రాహాము తన కుమారుని వధించుటకు తన చెయ్యి చాపి కత్తి పట్టుకొనగా**
**[11]యెహోవా దూత పరలోకమునుండి–అబ్రాహామా అబ్రాహామా అని అతని పిలిచెను;**
**అందుకతడు–చిత్తము ప్రభువా అనెను. [12]అప్పుడు ఆయన–ఆ చిన్నవానిమీద**
**చెయ్యి వేయకుము; అతని నేమియు చేయకుము; నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వేనుతీయలేదుగనుక నీవు దేవునికి భయపడువాడవని యిందువలన నాకు కనబడుచున్నదనెను. [13]అప్పుడు అబ్రాహాము కన్నులెత్తి**
**చూడగా పొదలో కొమ్ములుతగులుకొనియున్న ఒక పొట్టేలు వెనుకతట్టున కనబడెను. అబ్రాహాము వెళ్లి ఆ పొట్టేలును పట్టుకొని తన కుమారునికి మారుగా పెట్టి దహనబలిగా అర్పించెను. [14]అబ్రాహాము ఆ చోటికి యెహోవా యీరే అను పేరు**
**పెట్టెను. అందుచేత – యెహోవా పర్వతము మీద చూచుకొనును అని నేటివరకు చెప్పబడును.**

**వచనము 9. దేవుడు** నియమించిన **స్థలము** వద్దకు వారు వచ్చినప్పుడు, **అబ్రాహాము అక్కడ బలిపీఠటమును కట్టి కట్టెలు చక్కగా పేర్చాడు.** ఇస్సాకు పర్వతము పైకి కట్టెలు మోసాడు (22:6), అతడు వృద్ధాప్యములో ఉన్న తన తండ్రికి సహాయము చేసాడు, బలిపీఠమునకు రాళ్లు ఎత్తి వాటిని సరిచేసిన అబ్రాహామునకు అప్పటికి సుమారు వంద సంవత్సరముల వయస్సు ఉండవచ్చు. ఈ వృత్తాంతం యొక్క ప్రాధాన్యత, ఒకవేల, అబ్రాహాము యొక్క విధేయతతో కూడిన విశ్వాసమే; అయితే, ఇస్సాకు గల విశ్వాసము సహకరించినది, అతడు తాళ్ల యొక్క ఆవశ్యకతను ప్రశ్నించలేదు గనుక. యిదియుగాక, తన తండ్రి తనను తాళ్లతో **బంధించి** మరియు **ఆ పీఠటముపైనున్న కట్టెలమీద ఉంచినను** అతడు ఎదిరించలేదు. కట్టెలు మోయగలిగాడు గనుక, ఒకవేళ చేయాలనుకుంటే, తనను బంధించుటకు అబ్రాహాము యొక్క ప్రయత్నమును ఆపుటకు వయస్సురీత్యా మరియు బలమురీత్యా పోరాడగలడు అన్నది స్పష్టం. ఇస్సాకు తన తండ్రి ఉద్దేశ్యపూర్వకముగా దేవునికి తనను బాలి అర్పిస్తున్నాడు అనే సంగతి తనకు అర్థమైంది. దానికి అతడు ఇష్టపూర్వకముగా బాధితుడుగా మారిపోయాడు అనునదియే ఈ కథనము యొక్క ఉద్దేశము.

**వచనము 10. తన కుమారుని వధించుటకు తన చెయ్యి చాపి కత్తి** పట్టుకొనినప్పుడు అబ్రాహాము హృదయము వేదనతో నిండియుండవచ్చు. "వధించుట" שָׁחַט (*shachat*), అను పదమునకు "సంహరించుట" అని అర్థము. ఈ బలికి సంబంధించిన పదము సాధారణముగా పీఠటముపై అర్పించబడు జంతువుల గొంతును కోయుటను సూచిస్తుంది (లేవీ. 1:5, 11), కాని ఇది దేవతారాధనలో చంటిబిడ్డలను అన్యదేవతలకు బలి అర్పించు సంధర్భములో ఉపయోగించబడినది (యెష. 57:5; యెహెజ్కేలు 16:21; 23:39).

**వచనములు 11, 12.** అబ్రాహాము కత్తిని తన కుమారునిలోనికి

దింపకముందే, **ప్రభువు దూత** పరలోకమునుండి ఒక తక్షణ మాటతో అతనిని అడ్డగించెను: **అబ్రాహామా, అబ్రాహామా**!" ఒక వ్యక్తి యొక్క పేరు రెండుసార్లు వాడుట అతని తక్షణ శ్రద్ధకొరకు, అతడు నిమగ్నమైయున్న పనినుండి అతని ఆపుటకు అయి ఉంటుంది. ఇది అతనిని నూతన దైవిక సూచనలకు సిద్ధపరిచింది.[8] మరలా, పితరుని యొక్క సమాధానము **చిత్తము ప్రభువా** (22:1, 7 చూడండి). కథలో ఇది ఒక మలుపు, ఎందుకనగా ఇక్కడ దైవిక పరీక్ష యొక్క ఉద్దేశము నెరవేర్చబడింది. పరలోక స్వరము కుర్రవాని యొక్క జీవితానికి మొదటి నుండి పొంచియున్న అసలైన ప్రమాదము నుండి త్రిప్పివేసింది: **ఆ చిన్నవానిమీద చెయ్యి వేయకుము; అతని నేమియు చేయకుము.**

ఈ క్రింది తెలుపబడిన విషయము అనేకమంది విశ్వాసులను కలవరపరిచింది: **నీకు ఒక్కడైయున్న** [*yachid*[9]] **నీ కుమారుని నాకియ్య వేనుతీయలేదుగనుక నీవు దేవునికి భయపడువాడవని [భక్తి] ఇందువలన నాకు కనబడుచున్నదనెను.** కొంతమంది ఈ వ్యక్తికరణను గూర్చి దేవుడు భవిష్యత్తును చూడలేడని కేవలం సంఘటన జరిగిన సమయంలో ఆ విషయం తెలుసుకుంటాడని వ్యాఖ్యానించారు. ఇటువంటి అభిప్రాయం దేవుడు సర్వజ్ఞాని అనే విషయాన్ని స్పష్టపరుస్తున్న అనేక లేఖన భాగములకు విరుద్ధముగా ఉంటుంది (కీర్తనలు 139:1–18; యోహాను 21:17; రోమా. 11:33–36). 22:12లో ఉన్న ప్రత్యక్షతను అక్షరార్థముగా తీసుకొనకూడదు; యెహోవా యొక్క జ్ఞానము ఉపమానరీతిలో మాత్రమే పరిమితమైనది.

దీనిని స్పష్టపరచుటకు, 12వ అధ్యాయములో తాను పిలుపు పొందుకొన్న దగ్గరనుండి ప్రస్తుత వాక్యభాగము వరకు అబ్రాహాము యొక్క యాత్ర అంతటి సందర్భమును సమీక్షించాల్సిన అవసరముంది. పితరుడు తరచుగా తన విశ్వాసము మరియు విధేయతలతో పెనుగులాడాడు అని తన జీవిత కథనము సూచిస్తుంది. అప్పుడప్పుడూ తాను దేవునికి విధేయత చూపించుటకు సరిపోయేంత విశ్వాసము కలిగి యున్నాడు, మరియు ఇతర పరిస్థితులలో, విశ్వాసములో బలహీనత కారణంగా, పితరుడు అవిధేయత లేదా ఆయనకు కొద్ది విధేయత మాత్రమే చూపగలిగాడు. అయితే, ఈ సంధర్బంలో, దేవుడు అబ్రాహాము తన యెడల ఉన్న అంకిత భావము యొక్క లోతును వెదికాడు. కుమారుడైన ఇస్సాకును అర్పించుము అను చివరి పరీక్ష ద్వారా, పితరుడు ఆత్మీయతలో తగినంత ఎదిగి తనను హృదయపూర్వకముగా నమ్మి విధేయత చూపుతాడా లేదా అని దేవుడు పరిశీలించాడు. ఆ కోణంలో, దేవుడు మనవంటివాడే, కేవలం బుద్ధిపరంగానే కాక కాని—అనుభవపరంగా కుడా తెలుసుకోవాలనే తపన గలవాడు – ఇది తమ పిల్లలు తీవ్రంగా పరీక్షింపబడిన తరువాత కుడా తమ యెడల నమ్మకం కలిగి నిలబడి విధేయులుగా ఉన్నప్పుడు తల్లిదండ్రులు పొందే ఆనందంవంటిది.

దీనికి వ్యతిరేకమైనది కుడా సత్యమే. ప్రజల తమ విగ్రహారాధనను గూర్చి మారుమనస్సు పొందనందున మరియు ఇతర పాపాల కారణాన తాను ఎన్నుకొన్న దేశము నాశనమై చెరపట్టబడునని దేవుడు తెలుసుకొనెను (బుద్ధిపరంగా). అప్పటికీ, అది జరిగినప్పుడు, శారీరక తల్లిదండ్రులు తమ పిల్లలు అవిదేయులై నాశన దారినుండి వెనుదిరగనప్పుడు ప్రతిస్పంధించు విధంగా, దేవుడు ఒక విరిగిన హృదయము యొక్క వేదనను మరియు నిరాశను అనుభవించెను[10] (హోషేయ 11:1–8).

**వచనము 13**. దూత తనతో మాట్లాడిన తరువాత, **అబ్రాహాము కన్నులెత్తి చూడగా పొదలో కొమ్ములుతగులుకొనియున్న ఒక పొట్టేలు** కనబడెను. ఈ బలి పశువు ఇక్కడ కనబడుట పితరుడు తన కుమారునితో పలికిన మాటను జ్ఞాపకం చేస్తుంది: "దేవుడే దహనబలికి గొఱ్ఱెపిల్లను చూచుకొనును" (22:8).

**అబ్రాహాము వెళ్లి ఆ పొట్టేలును పట్టుకొని తన కుమారునికి మారుగా పెట్టి దహనబలిగా అర్పించెను.** ఒక వ్యక్తి (ఇస్సాకు) స్థానంలో ప్రత్యామ్నాయ బలిగా ఒక జంతువును వధించుట బైబిలులో మొదటి స్పష్టమైన ప్రస్తావన, ఆ వ్యక్తి జీవించుటకు అనుమతించబడినాడు. ధర్మశాస్త్రములో ఉన్నట్లుగా (లేవీ. 1:2–9; 4:27–31), ఇది ఒక విమోచన బలికాదు, ఎందుకంటే దాదాపుగా తన తండ్రి చేతిలో మరణమును పొందిన ఆ పిల్లవాని యొక్క పాపము వలన కాదు, కానీ అది పితరుని యొక్క విశ్వాసము యొక్క ఒక విజయవంతమైన పరీక్ష. ఆ సమయానికి, దేవుడు "మృతులను సహితము లేపునని, దాని నుండి అతను [ఇస్సాకు]ను ఒక విధముగా తిరిగి పొందుకొనెను" (హెబ్రీ. 11:19) అబ్రాహాము నమ్మెను, అది, "అలంకార రూపములో మాట్లాడుట" (NIV).[11] అబ్రాహాము ఇస్సాకు చర్మమును కత్తితో గుచ్చనప్పటికినీ తన హృదయ నిశ్చయతతో ఇస్సాకు యొక్క శరీరములోనికి ఇదివరకే పొడిచేసాడు. అందువలన తన ఆనందము చనిపోయిన తన కుమారుని తిరిగి పొందిన ఆనందము వంటిదిగా ఉండెను.

**వచనము 14. అబ్రాహాము ఆ చోటికి** יְהוָה יִרְאֶה (*YHWH Yir'eh*), యెహోవా యీరే అని పేరు పెట్టెను, ఇది యెహోవా చూచుకొనును అని అనువదించబడెను. ఈ పదము **యెహోవా చూచుకొనును** అని కుడా అర్థమునిచ్చును (KJV చూడండి); కాని ఇక్కడ, 8వ వచనమును బట్టి చూస్తే, "సమకూర్చును" అనునది శ్రేష్ఠ భావమునిచ్చును. పితరుడు తన సొంత విశ్వాస్యత విధేయత కనపరుచుట కొరకు ఈ స్థలమునకు "అబ్రాహాము విధేయుడు" అని పేరు పెట్టలేదు; కానీ, తన కుమారుని బలికి బదులుగా తన ప్రభువు సమకూర్చిన పొట్టేలు సమకూర్పును ఘనపరిచాడు. దీనికి మరో విషయాన్ని చేరుస్తూ, అతడి వృత్తాంతమును చదువువారందరికీ మోషే చెప్తున్నాడు, **యెహోవా పర్వతము మీద చూచుకొనును అని నేటివరకు చెప్పబడును**.

## దేవుని యొక్క వాగ్దానము నూతనపరచబడుట (22:15–19)

**[15]యెహోవా దూత రెండవ మారు పరలోకమునుండి అబ్రాహామును పిలిచి యిట్లనెను [16]నీవు నీకు ఒక్కడే అయ్యున్న నీ కుమారుని ఇయ్య వెనుకతీయక యీ కార్యము చేసినందున [17]నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను; నీ సంతతి వారు తమ శత్రువుల గవిని స్వాధినపరచుకొందురు [18]మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానమువలన ఆశీర్వదించబడును నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చెననెను [19]తరువాత అబ్రాహాము తన పనివారి యొద్దకు తిరిగి రాగా వారు లేచి అందరును కలిసి బెయేర్షెబాకు వెళ్లిరి. అబ్రాహాము బెయేర్షెబాలో నివసించెను.**

**వచనములు 15, 16. పరలోకము నుండి మరియొక సందేశము వచ్చెను. ప్రభువు దూత, నా తోడని ప్రమాణము చేసెను,** దీని అర్థము అబ్రాహాముతో ప్రమాణములో ప్రతేక విలువ మరియు ప్రాముఖ్యతకు సూచనగా ఉంది, ఎందుకనగా యెహోవా నమ్మదగిన వ్యక్తిత్వం మీద అది ఆధారపడి ఉంది (యిర్మీయా 22:5; 49:13; ఆమోసు 4:2; 6:8; హెబ్రీ. 6:13–18 చూడండి). తరువాత యెహోవా ఈ గంభీర ప్రమాణమునకు గల కారణమును పితరునికి తెలిపాడు: **ఎందుకనగా** [అతడు] **ఈ కార్యము చేసినందున** – అనగా, తన **కుమారుని** ఉపసంహరించుకోకుండా, తన **ఒకే** [ఏకైక] కుమారుడు ఇస్సాకు యొక్క మరణం తన చేతులోనే ఉందనే ఆలోచన ఉన్ననూ, అతడు విశ్వాసమునకు విధేయుడై నడిచెను.

**వచనము 17.** అబ్రాహాము తన క్రియల ద్వారా అద్భుతమైన విశ్వాసమును ప్రదర్శించెను గనుక, యెహోవా అతనికి చేసిన పూర్వ వాగ్దానములను పునరుద్ఘాటించెను. ఈసారి, వాగ్దానములు దేవుని యొక్క మారని వ్యక్తిత్వం ద్వారా నిశ్చయము చేయబడ్డాయి. ఆ వాగ్దానము ఇదే: **నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను** పూర్వపు సందర్భములో వలె, "సంతానము" (זֶרַע, *zera'*) అనునది హెబ్రీ భాషలో ఏకవచనం; కాని ఇక్కడ ఉపయోగించిన రీతిగా, తరచుగా "వారసులు" (NIV) లేదా "సంతానము" (NRSV) అను సాముహిక అర్థాన్ని కలిగియుంది. "ఆకాశ నక్షత్రములు" మరియు "సముద్రతీర మందలి … యిసుక" అసంఖ్యాకమైన జనమును సూచించును (13:16; 15:5; 26:4; 28:14; 32:12).

పితరుని యొక్క సంతతి తమ శత్రువుల గవిని స్వాధినపరచుకొందురు అను

వాగ్దానము భాషా భాగములోని "synecdoche," అను ఉపలక్షణాలంకారముగా ఉపయోగించింది, దానిలో ఒక భాగము (ఒక గవిని) మొత్తమును (ఒక పట్టణము)[12] తెలుపుటకు ఉపయోగిస్తారు. ఒక పట్టణమును ఆక్రమించుటకు దాని గవినిని తగులబెట్టి నాశనం చేయడం లేదా కోట గోడలు బద్దలగొట్టడం కీలకం. ఈ వాగ్దాన భాగము ఇశ్రాయేలీయులు కనాను భూభాగము స్వతంత్రించుకొనుటలో ఆశించడమైనది. అది యెహోవాతో మొదలై దావీదు రాజు ఏలుబడి వరకూ పూర్తికాలేదు.

**వచనము 18**. యెహోవా యొక్క వాగ్దానము తరువాతి భాగం –అబ్రాహాము యొక్క **సంతానమువలన భూలోకములోని** [జరగబోవు] **జనములన్నియు ఆశీర్వదించబడును** – యేసు క్రీస్తు, దావీదు యొక్క శ్రేష్ఠ కుమారుడు, ఈ లోకమునకు వచ్చేంత వరకూ ఆ వాగ్దానము ఫలవంతం కాలేదు (మత్తయి 1:1–17). యేసు మరణ మరియు పునరుత్థానముల తరువాత, అది ఆయన మెస్సీయగా రుజువుపరచుకొనెను (అపొ. 2:29–36; రోమా. 1:1–4), వాగ్దాన సంతతి అను విషయం విస్తృతపరచబడి క్రీస్తునందు విశ్వాసముంచి మరియు బాప్తిస్మము పొందిన వారందరికీ వర్తింపజేయడం జరింగింది. దేవుని యొక్క వాగ్దాన ప్రకారము, అలా మారిన వారందరూ, అన్ని దేశముల నుండి, అబ్రాహాము యొక్క "సంతతి" (వారసులు) మరియు "హక్కుదారులు"గా లెక్కించబడుదురు (గలతీ. 3:8, 9, 26–29). ఇదంతయూ వాగ్దాన నెరవేర్పు చూచుటకు పితరుడు కుడా బ్రత్కి ఉండడు అను ఒక విషయాన్నితెలుపుతుంది; "తన తోడని" ప్రమాణము చేసిన యెహోవా, వాటిని ఎదో ఒక రోజు నేరవేరుస్తాడని, తన విశ్వాసము ద్వారా అతడు నడుస్తూ ఉండాలి (హెబ్రీ. 6:13, 14).

దేవుడు అబ్రాహాము యొక్క "సంతతి" (సంతానము) ద్వారా సమస్త దేశములను ఆశీర్వదించబడును అని చెప్పెను ఎందుకనగా [అతడు] స్వరమునకు [యెహోవా యొక్క] **విధేయత చూపెను**. ఇంతకు ముందు, ఈ వాగ్దానములు పూర్తిగా దేవుని యొక్క చిత్తము మరియు ఉద్దేశములపై ఆధారపడినవి. కానీ ఇప్పటినుండి, యెహోవా యొక్క చిత్తము మరియు పితరుని యొక్క విధేయత రెండింటిపైనా ఆధారము చేసుకోనును. అబ్రాహాము మరియు ఆదికాండము యొక్క వృత్తాంతమునకు మించి, కనాను దేశములో తాము స్థిరపడుటకు మరియు అక్కడ కొనసాగుటకు ప్రయత్నిస్తున్న పితరుని యొక్క సంతతికి విధేయత అనునది విజయమునకు అత్యవసరమైనది (ద్వితీ. 6:4–15; 11:13–17; 30:15–20). ఈ గొప్ప పరీక్ష నందు అబ్రాహాము యొక్క విశ్వాస విధేయత–ఇస్సాకును బలి అర్పించుట–అనునది కష్టసమయంలో ఉన్న విశ్వాసులు అనుసరించుటకు మాదిరిగా ఉంటుంది.

**వచనము 19**. పొట్టేలును అర్పించిన తరువాత, **అబ్రాహాము తన పనివారియొద్దకు తిరిగి రాగా వారు లేచి అందరుకలిసి బెయేర్షెబాకు** [ఇంటికి]

**వెళ్లెను.** "అబ్రాహాము" "తన యువకుల యొద్దకు" తిరిగి వచ్చుట అను ఈ భాగము యొక్క సంక్షిప్త ముగింపు శతాబ్దాలుగా వ్యాఖ్యాతలను కలవరపరిచింది. పండితులు ఈ మాటలో ఇస్సాకు లేకపోవడము వలన దీనిని గూర్చి ఎన్నో చిత్రమైన వివరణలు ఇచ్చారు. పితరుడు నిజానికి తన కుమారుని పాపపరిహారార్థ బలిగా హతమార్చాడని కొందరు పేర్కొన్నారు. అబ్రాహాము అతని చంపగా, దేవుడు మృతులలోనుండి అతనిని లేపెనని, దేవదూతలు అతనిని పరలోకమునకు తీసుకొనిపోయిరని ఇతరులు బోధించిరి. వీటితోపాటు, "ఇస్సాకు ఎక్కడికి వెళ్లెను?" అను ప్రశ్నకు జవాబిచ్చుటకు అనేకమైన ఊహాత్మక ప్రయత్నాలు జరిగాయి.

ఈ చివరి భాగములో ఇస్సాకు ఎందుకు కనిపించుట లేదు అను దానిని గూర్చి ప్రయత్నించుట అనవసరము అనుటకు రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిగా, కథ చివరి భాగములో ఇస్సాకు లేకపోవట అనునది కథ ప్రారంభములో శారా లేకపోవటతో సమాంతరముగా ఉంది. స్పష్టముగా, అబ్రాహాము ఇస్సాకులు మోరియా పర్వతమునకు చేరుకొనక ముందు, శారా యొక్క భావాలు, ఆలోచనలు, లేదా మాటలను బహిర్గతం చేయడం రచయిత యొక్క ఉద్దేశం కాదు. తన కుమారుడు అగ్ని పరీక్ష నుండి తిరిగి వచ్చిన తరువాత వాటిని దాచుట అతడు ముఖ్యమని అనుకోలేదు.

రెండవది, ఈ కథనము చివరి భాగములో ఇస్సాకు లేకపోవడమును గురించిన ఉహాగానాలు పాఠకుని యొక్క దృష్టిని దాని యొక్క కేంద్ర భావము నుండి తప్పుదోవ పట్టిస్తాయి. ఇస్సాకు మానసిక స్థితిని లేదా తాను తన తండ్రి తిరిగి బెయేర్షెబాకు తిరిగి వచ్చినప్పుడు అతడు ఏమి చెప్పెను అనునది వ్రాయుట ఈ కథనము యొక్క ఉద్దేశము కాదు. బదులుగా, అబ్రాహాము యెహోవా తనకు పెట్టిన ఊహకందని పరీక్షలో గెలిచిన తన విశ్వాసమును ప్రాధాన్యపరచుట కథలోని ఉద్దేశము: వాగ్దాన కుమారుడు, తన కుమారుడైన ఇస్సాకును చంపుట. ఈ వాక్యభాగము అతనికి దేవుని మీద ఉన్న అంచలమైన ప్రశ్నించని సంపూర్ణ విధేయతను మనకు బోధిస్తుంది, అదే భవిష్యత్తులో ఉండే విశ్వాసులకు అతనిని తండ్రిగా చేసింది. అతడు విశ్వసించిన ప్రకారము విశ్వసించిన వారందరూ ఆయన ఆత్మీయ సంతానము.

## అబ్రాహాము యొక్క కుటుంబమును గూర్చిన నివేదిక (22:20–24)

**[20]ఆ సంగతులు జరిగిన తరువాత అబ్రాహామునకు తెలుపబడినదేమనగా– మిల్కా అను ఆమెయు నీ సహోదరుడగు నాహోరునకు పిల్లలను కనెను. [21]వారు ఎవరెవరనగా అతని జ్యేష్ఠకుమారుడైన ఊజు, ఇతని తమ్ముడైన బూజు, అరాము తండ్రియైన కెమూయేలు, [22]కెసెదు, హజో, పిల్దాషు, యిద్లాపు, బెతూయేలు. బెతూయేలు రిబ్కాను కనెను. [23]ఆ యెనిమిదిమందిని మిల్కా అబ్రాహాము**

**సహోదరుడగు నాహోరునకు కనెను. [24]మరియు రాయామా అను అతని, ఉపపత్నియు తెబహును, గహమును తహషును మయకాను కనెను.**

తెరహు, అబ్రాహాము యొక్క తండ్రి, మరొక ఇద్దరు కుమారులు గలవాడు: నాహోరు మరియు హారాను. కుటుంబము కనానుకు వెళ్లకముందు హారాను ఊరులో మృతిపొందెను (11:27, 28). ఆదికాండము యొక్క రచయిత 12 నుండి 19 అధ్యాయాలలో హారాను యొక్క కుమారుడు లోతు కథనమును చేర్చెను. ప్రస్తుతానికి, ఆ క్రమమును వెనుకకు పెట్టి మరియు తన మనవరాలు, తరువాత ఇస్సాకును వివాహము చేసుకొనే (అధ్యా. 24), రిబ్కాను పరిచయం చేసేందుకు నాహోరువైపునకు వచ్చెను.

**వచనము 20**. అబ్రాహాము యొక్క సహోదరుడైన **నాహోరు** యొక్క వార్తకు ఇస్సాకు యొక్క అర్పణకు మధ్య వారముల కంటే, సంవత్సరములు జరిగి ఉండవచ్చు. **ఆ సంగతులు జరిగిన తరువాత** అను వ్యాఖ్య బహుశా ఒక బిడారు ప్రయాణికుని ద్వారా, పితరుడు హారానులో ఉన్న తన సహోదరుని యొక్క కుటుంబము గురించి తెలుసుకొనుటకు ముందు కొంత నిరవధిక కాలమును తెలుపుచున్నది. హారాను కుమార్తె అయిన **మిల్కా** (11:29), అబ్రాహాము యొక్క సహోదరుడు నాహోరుకు **పిల్లలను జన్మనిచ్చిన** మాట అబ్రాహామునకు ఆశ్చర్యము కలిగించినట్లు అనిపిస్తుంది. నిజముగా, వారు హారాను నుండి విడిపోయినప్పుడు సహోదరులు ఎవ్వరికీ పిల్లలు లేరు; కాని ఇద్దరూ, తరువాత సంవత్సరాలలో, తండ్రులు అయ్యారు. అలాగే మిల్కా శారా కంటే చాలా తక్కువ వయస్సు గలది. ఆమెకు ఎనిమిది మంది కుమారులు అయితే శారాకు మాత్రం ఒక్కడే కుమారుడు.

**వచనములు 21, 22**. మిల్కా యొక్క జ్యేష్టకుమారుడు **ఊజు**. " ఊజు" అను ఈ పేరు దేశముల పట్టికలో ఆరాము యొక్క వారసుడు కూడా కలిగియుండెను కనుక, దీనిని గూర్చి ఆందోళన చెందకూడదు. ఊజు అను ఈ పదము పాత నిబంధనలో ఒక స్థలమునకు కూడా వాడబడెను (10:23 వివరణ చూడుము).

ఇక్కడ మనము చూసే **బూజు** యాకోబు కుమారుడైన, గాదు యొక్క వారసుడు కాదు (1 దిన. 5:11, 14). ఈ పేరు ఒక ప్రదేశమునకు కూడా వాడబడెను. యోబుకు ఆలోచన చెప్పిన ఎలీహు బూజు అను ప్రాంతమునకు చెందినవాడుగా వ్రాయబడెను (యోబు 32:2), యిర్మీయా వీరిని అరబీదేశపు వారైన దదానీయులు, తేమానీయులతో పాటుగా ఉదాహరించెను (యిర్మీయా 25:23).

**కెమూయేలు** అను ఈ పేరు సంఖ్యా. 34:24 మరియు 1 దిన. 27:17 నందు ఎటువంటి సంబంధము లేని వ్యక్తులకు ఇవ్వబడెను. ఇతడిని గూర్చి, 10:22 నందు షేము యొక్క వారసునిగాను, ఆరామునకు తండ్రిగా మాత్రమే

తెలియజేయబడెను. అయినప్పటికీ, **ఆరాము** అను పేరు హారానులో నాహోరు యొక్క వంశమునకు తగిన ఒక అరామియా సంబంధము కలిగి ఉంది.

**కెసెదు** అను పేరు పాత నిబంధనలో మరెక్కడా కనిపించదు. ఇది క్రీ.పూ. ఎడవ శతాబ్దం ప్రారంభంలో నెబుకద్నెజరు క్రింద బబులోను సామ్రాజ్యము స్థాపించిన కల్దీయులతో జతచేయబడినది. **హజో**, **పిల్దాషు**, ఒక **యిద్లాపు** అనువారు పురాతన సాహిత్యములో పెర్కొనబడినారు.

**బెతూయేలు** నహోరునకు మిల్కా కనిన ఎనిమిది కుమారుల పట్టికలో చివరివాడు. అతని పేరుకు "దేవునిలో నివసించువాడు" అని అర్థము కావచ్చు లేక దానికి సమానంగా "దేవుని మనిషి"[13] అని కుడా కావచ్చు. 25:20లో, బెతూయేలు, పద్దనరాములో నివసించిన, ఒక "అరామీయుడు"గా గుర్తించబడ్డాడు (వాయువ్య మెసొపొతమియ).

**వచనము 23. బెతూయేలు రిబ్కా మరియు లాబానుల** యొక్క తండ్రి (24:15, 47; 28:5). వాక్యములో పేర్కొన్న విధముగా ఇక్కడ రిబ్కా నాహోరు యొక్క ఒకే స్త్రీ వారసురాలుగా తెలుపబడినది. రిబ్కా యొక్క పరిచయం 24వ అధ్యాయములో ఇస్సాకుతో తన వివాహమును గూర్చి పాఠకులను సిద్ధం చేస్తుంది.

**వచనము 24**. నాహోరు, తన సహోదరుడు అబ్రాహాము వలె, ఒక **ఉపపత్నిని** కలిగియున్నాడు; ఆమె పేరు **రయూమా**. ఒక ఉపపత్ని బానిస స్త్రీ, ఆమె సొంత భార్య కంటే తక్కువ చట్టపరమైన హక్కులు గల రెండవ తరగతి భార్యగా మారుతుంది (16:3 యొక్క వివరణను చూడండి). అయితే, ఆమె భర్త యొక్క కుటుంబంలో భాగంగా, ఆమె కుమారులు కుడా తమ తండ్రి వారసత్వంలో నుండి ఒక వాటా పొందుకుంటారు.[14] రయూమా నలుగురు కుమారులకు జన్మనిచ్చింది: **తెబహు మరియు గహము మరియు తహషు మరియు మయకా**. వారిని గూర్చి కొంచెమే తెలుపబడెను, కాని వారి పేర్లు ఆధునిక లెబనోను మరియు సిరియాలో వివిధ ప్రాంతాలతో సంబంధము కలిగి ఉన్నాయి.[15] మొత్తంమీద, నాహోరుకు పన్నెండు మంది కుమారులు–తన భార్య మిల్కా ద్వారా మరియు ఉపపత్ని రయూమా ద్వారా నలుగురు.

## అన్వయము

### అబ్రాహాము యొక్క విశ్వాసము (అధ్యాయములు 12–22)

కల్దీయుల ఊరను పట్టణము నుండి తన బంధువులను విడచి కనాను దేశమునకు వెళ్లుటకు పిలువబడినప్పటి నుండి అబ్రాహాము దేవుని స్వరమును వినుట ద్వారాను మరియు దేవునికి విధేయత చూపించుట ద్వారాను,

విశ్వాసమందు అభివృద్ధి చెందుచుండెను.

వాగ్దాన భూమిలోకి ప్రవేశించి కొద్ది కాలము కూడా కాకముందే ఏర్పడిన కరువును బట్టి అబ్రాహామును అతని పరివారమును ఐగుప్తునకు వెళ్లిరి. అక్కడ తన భార్యను గూర్చి, ఆమె తన సహోదరి అని ఫరో ఎదుట అబద్ధము చెప్పెను (12:10–20). కొన్ని సంవత్సరాల తరువాత గెరారు రాజు ఎదుట కుడా ఇట్లే చేసెను (20:1–18). ఒక సమయమందు, సహజముగా పుట్టే కుమారుని గూర్చిన ఆలోచనకు బదులుగా తన సేవకుడైన ఎలీయెజెరును తన వారసునిగా చేసుకొన తలచెను (15:1–4). శారా మాటను బట్టి హాగారును భార్యగా చేసుకొని, ఆమె ద్వారా ఒక కుమారుని కనెను (16:1–4). ఇష్మాయేలు పుట్టిన తరువాత, అతడే తనకు వాగ్దాన పుత్రునిగా ఉండుటకు అంగీకరించమని దేవుని బ్రతిమాలెను. ఒక ముసలిదానిగా శారా ద్వారా తనకు ఒక కుమారుని అనుగ్రహింపబోతున్నానని దేవుడు తెలిచేయగా అవిశ్వాసముతో నవ్వుకొనెను (17:1; 15–19).

కొన్ని సమయాలలో పితరుడైన అబ్రాహాము యొక్క విశ్వాసము అస్థిరముగాను, అతని విధేయత పరిపూర్ణతకు దూరముగాను ఉండెను. కానీ, అబ్రాహాము యొక్క అనుభవాలన్నిటిలో దేవుడు అతని యొక్క బంగారమును, వెండిని, మందలను, పనివారినీ విస్తరింపచేయుచు వచ్చి తన నమ్మకత్వమును కనుపరచెను. అబ్రాహాము యొక్క విశ్వాసము బలహీనముగా ఉన్నను ఊరులోను, హారానులోను దేవుడు తన వాగ్దానమును మరలా పునరుద్ఘాటించెను.

అబ్రాహాము తన యందు నమ్మికను కోల్పోయినప్పటికిని, దేవుడు అతనిపై నమ్మికను కలిగియుండెను. అబ్రాహాము తన మనుష్యులతో కలిసి నల్గురు తూర్పు రాజులను జయించిన తరువాత (14:8–16), దేవుడు తనకు భయపడే దాసుడైన అబ్రాహాముతో, “నేనే నీకు కేడెము, నీ బహుమానము అత్యదికమగును” (15:1) అని చెప్పెను. అబ్రాహాము తొంబైతొమ్మిది సంవత్సరములు, శారా ఎనబైతొమ్మిది సంవత్సరములు కలిగిన వారిగా ఉన్నపుడు దేవుడు తన నిబంధనను అనగా పుట్టబోయే కుమారుని గూర్చి మరలా తెలియజేసెను. దేవుడు తనను తాను *‘El Shadday*, “సర్వశక్తిగల దేవుడు”గా బయలుపరచుకొనెను (17:1–8, 15–19). తరువాత, దేవుడైన యెహోవా అబ్రాహాము మరియు శారాలకు పుట్టబోయే కుమారుని గూర్చిన వాగ్దానమును పునరుద్ఘాటించెను (18:10). శారా కూడా ఈ విషయమును బట్టి నవ్వుకొనెను. దేవుడు మరలా తన వాగ్దానమును తెలియజేసి, వచ్చే సంవత్సరం కుమారుడు పుట్టునని సూచించెను. తనకు “అసాధ్యమైనది” ఏదియు లేదు అను మాట ద్వారా దేవుడు తన సంభాషణను ముగించెను (18:9–15).

దేవుడైన యెహోవా యొక్క వాగ్దానములు మరియు విశ్వాస్యతను బట్టి అబ్రాహాము యొక్క విశ్వాసము నానాటికి బలపడెను. తన యొక్క, తన భార్య యొక్క శరీరములు సంతానము విషయములో మృతతుల్య మైనప్పటికినీ,

అబ్రాహాము “దేవుడు ... మృతులను సజీవులనుగా చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగా పిలుచువాడును” (రోమా. 4:17) అని నమ్ముట నేర్చుకొనెను. అతడు తన నిరీక్షణకు దేవుని యొక్క శక్తిని, విశ్వాస్యతను ఆధారముగా చేసుకొనెను. మనము ఈ రీతిగా చదువుచున్నాము,

> నిరీక్షణకు ఆధారము లేనప్పుడు దేవుని వాగ్దానమును బట్టి, తాననేక జనములకు తండ్రి అగుదుననియు, అవిశ్వాసముతో దేవుని వాగ్దానమును సందేహింపక, దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలమునొందెను (రోమా. 4:18–21).

ఆదికాండములోని వాక్యభాగములో, “దేవుడు తాను చెప్పిన ప్రకారము శారాను దర్శించెను, కనుక శారా గర్భవతియై అబ్రాహాము యొక్క ముసలితనములో అతనికొక కుమారుని కనెను” (21:1, 2a). గొడ్రాలిగా అనేక సంవత్సరాలు ఎంతో వేదనతో గడిపిన తరువాత ఆమె విశ్వాసము కూడా వాస్తవమైనదనిగ మారెను. ఈ సారి ఆమె నవ్వినది అవిశ్వాసముతో కాదు గాని సంతోషముతో. ఇది వినువారెల్ల నా విషయమై నవ్వుదురనెను (21:6).

హెబ్రీ పత్రిక రచయిత అబ్రాహాము మరియు శారాల విశ్వాస స్పందనను అన్ని తరములలో ఉన్న దేవుని ప్రజలకు మాదిరయైన ఉదాహరణగా చూపెను (హెబ్రీ. 11:8–12). దేవుని వాగ్దాన నెరవేర్పును అనుభవించిన తరువాత, అనగా తమ వృద్ధ శరీరములు నూతన బలమును పొందుట, ఇస్సాకు యొక్క జననమును బట్టి, దేవుడు సర్వ శక్తిగల దేవునిగా వారు తెలుసుకొనిరి.

అబ్రాహాము ఎంతో కాలం ఎదురుచుడగా పుట్టిన వాగ్దాన పుత్రుడైన ఇస్సాకును దేవుడు దహన బలిగా ఇమ్మని అడిగినప్పుడు, అతని విశ్వాసము అంతిమ పరీక్షకు గురైనది (22:1–14). ఎటువంటి ప్రశ్న అడగకుండా, అబ్రాహాము తన కుమారుని మోరీయా పర్వతమునకు తీసుకొని వచ్చి బలిపీఠంపై ఉంచెను. అతడు తన కుమారుని పై కత్తి ఎత్తగా ఒక దూత అతనిని ఆపెను. అబ్రాహాము ఈ సందర్భములో, దేవుడు చనిపోయిన వానిని కూడా తిరిగి లేపగలడు అని సంపూర్ణముగా నమ్మెను. దీనిని బట్టి, అబ్రాహాము ఎంతో గొప్పగా దీవించబడెను, అంతేకాక విశ్వాసులకు తండ్రి ఆయెను (రోమా. 4:16).

## మన విశ్వాసము పరీక్షింపబడుట (22:1–14)

జీవితములో ప్రాముఖ్యమైన సమయాలలో శ్రమల గుండా వెళ్లడం ఆహ్లాదకరమైన అనుభవము కాకపోయినను, ఎంతో అవసరము. ఒక వ్యక్తి స్కూల్లో కష్టమైన పాఠాలను సాధన చేయుట, ఒక క్రొత్త ఉద్యోగం కోసం ప్రయత్నించుట, ఒక నమ్మకమైన ఉద్యోగస్తుడిగా ఉండుటకు పోటితత్వ మును, ఉత్పాదకతను

పెంచుకొనుటకు ప్రయత్నించుట అనునవి సాధారణమైన విషయాలు. అదేరీతిగా, విశ్వాస ప్రయాణంలో కూడా పరీక్షలు మరియు ప్రయత్నాలు, ఒక వ్యక్తి ఆత్మీయముగా ఎదుగుటకును, అతనికి దేవునికి మధ్యగల నిబద్ధతను తెలియపరచుటకును ఎంతో అవసరము. ఒక బరువులు మోసే వక్తి తన కండరాలను బలపరుచుకోనటకు అతనికి ప్రతిఘటనను ఇచ్చే దానితో పనిచేయవలెను. అదేరీతిగా, దేవుడు దుర్మార్గత అనే అలలకు ఎదురుగా ఈదుటకును, పతనము అనే సముద్రములోనికి దిగిపోకుండునట్లు మన ఆత్మీయ కండరములను బలపరచబడుటకు సాతనుచేత మనము శోదింపబడటకు అనుమతించును.

శోధన (దుష్ట భావముతో) అని తర్జుమా చేయబడిన పదము హెబ్రీ, గ్రీకు భాషలలోని ఒకే మూలమునుండి వచ్చినదే, కానీ తరుచుగా పరీక్ష (మంచి భావముతో) అని అనువదించబడినది. సందర్భం దాని అర్థమును నిర్ణయించును. లేఖనముల ప్రకారము సాతాను విశ్వాసిని “శోదించి” ఆత్మీయముగా పతనము చేయును[16] (మత్తయి 4:1–11; మార్కు 1:13; 1 కొరింథీ. 7:5; 1 థెస్స. 3:5; యాకోబు 1:13–15). దేవుడు తన ప్రజలను బలపరుచుటకును, తన యందు వారికి గల విశ్వాస్యతను ఋజువు చేయుటకును వారిని పరీక్షించును (22:1; నిర్గమ. 20:20; ద్వితీ. 8:2; యోహాను 6:6; 1 కొరింథీ. 10:13; హెబ్రీ. 11:17; యాకోబు 1:2–4,12).

*కొన్ని సమంజసమని అనిపించకపోయినా, కఠినమైన ఆజ్ఞలకు విధేయత చూపించవలెనని దేవుడు తన ప్రజలకు పరీక్ష* పెట్టును (22:1, 2). అబ్రాహామునకు వాగ్దాన పుత్రుడైన ఇస్సాకును మోరియ పర్వతముపై “దహన బలిగా” అర్పించమని దేవుడు చెప్పిన మాట చాలా కష్టతరముగాను, అసమంజసమైనదిగాను అనిపించి ఉండవచ్చు. కాని, అబ్రాహామునకు దేవుడు ఇచ్చిన ఆజ్ఞలలో ఇది మొదటిది కాదు. “పరీక్ష” అను పదము ఈ సందర్భములలో కనిపించనప్పటికిని, దేవుడు అబ్రామును కల్దీయుల ఊరులోను, హారానులోను పిలుచుట ద్వారా పరీక్షించెను. ఈ రెండు సమయాలలో, దేవుడు తన కుటుంబమును విడిచి కనానుకు వెళ్లమనెను (11:31; 12:1–4; అపొ. 7:2–4). అతడు ఈ సందర్భములలో కొంతమట్టుకే విధేయత చూపి, తన కుటుంబమును తన వెంట తీసుకొని హారానులో అనేక సంవత్సరములు ఆగిపోవుటను బట్టి, ఈ పరీక్షలలో అంతగా విజయం పొందలేదు.

చివరికి అబ్రాహాము వాగ్దాన దేశము చేరినప్పటికిని, కరువును బట్టి అక్కడ నిలిచియుండలేదు. అతడు ఐగుప్తుకు వెళ్లి, ఫరోతో తన భార్యను గూర్చి, ఆమె తన సహోదరి అని అబద్ధము చెప్పెను (12: 10–20). మరికొన్ని సం.ల తరువాత ఇదే అబద్ధమును గేరారు రాజైన అబిమెలేకుతో కుడా చెప్పెను (20:1–18). ఈ రెండు పరీక్షలలో అబ్రాహాము ఓడిపోయెను.

శారా తన దాసియైన హాగారు ద్వారా కుమారుని కనమని చెప్పిన ఆలోచనకు అబ్రాహాము సమ్మతించెను (16:1−4). అబ్రాహాము తొంబైతొమ్మిది శారా ఎనబైతొమ్మిది ఏండ్ల వారై యుండగా దేవుడు మరుసటి ఏడాది వారికి ఒక కుమారుని ఇచ్చెదనని చెప్పెను. ఈ దైవిక ప్రకటనకు స్పందిస్తూ అబ్రాహాము నేలపై పడి అవిశ్వాసముతో నవ్వుకొనెను. ఇష్మాయేలును వాగ్దాన పుత్రునిగా అంగీకరించమని దేవుని బ్రతిమాలెను (17:15−19).

ఈ ఉదాహరణలన్నిటిలో, అబ్రాహాము పరాజయం పొందెను. అవిశ్వాసముతో దేవుని వ్యతిరేకముగా తన హృదయమును కఠినపరచుకొనుట వలన పరాజయం పొందలేదు కాని, దేవుని ఇంకా నమ్ముతూ ఆయన చిత్తమును చేయగోరెను. అయినప్పటికీ, కొన్ని కష్టమైన పరిస్థితులలో, తన సొంత ఆలోచనయే దేవుని ఆలోచన కన్నా సహేతుకముగాను, న్యాయమైనదిగాను, ఉపాయముగాను భావించెను. "వేలిచుపుతో కాక," "విశ్వాసముతో నడుచుట"ను అతడు నేర్చుకోవలసియున్నది (2 కొరింథీ. 5:7).

ఇదే పురాతాన సమస్య ఈ రోజులలోను ఉన్నది. మనము ఎదురయ్యే అపాయమును గ్రహించక, దేవుడు మన ముందు ఉంచిన దాని కన్నా ఇంకా గొప్ప మార్గము మనకు ఉన్నదని భావించి తడబడతూ, కొన్ని సార్లు పడిపోతుంటాము. జ్ఞానియైన ఒకరు ఈ రీతిగా అనెను, "ఒకని ఎదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును" (సామెతలు 14:12).

యేసు ప్రభువు కూడా తనను వెంబడింపగోరిన వారిని, మానవ దృష్టిలో కష్టతరముగాను, అసాధ్యముగాను అనిపించే వాటిని చేయమని చెప్పెను.

1. ఒక సంధర్బములో, తన శిష్యునిగా ఉండగోరిన ఒకనితో "నన్ను వెంబడించు" అని చెప్పెను. ఆ మనుష్యుడు, "మొదట నేను వెళ్లి నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవిమ్మనెను." అతని మాటను త్రోసిపుచ్చుచూ యేసు, "మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము, నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించమని వానితో చెప్పెను" (లూకా 9:59, 60). ప్రాచీన తూర్పు దేశ సంప్రదాయాలలో తలితండ్రులను ఒక సరియైన పద్ధతిలో పాతిపెట్టుట అనేది ఒక ప్రాముఖ్యమైన విషయము. ఆ వ్యక్తి యొక్క తండ్రి మరణించాడో, మరణసిద్ధముగా ఉన్నాడో లేక ఆరోగ్యముగా ఉన్నడో మనకు తెలియదు. ఆ వ్యక్తి తన తండ్రిని తాను శిష్యునిగా ఉండక తప్పించుకొనుటకు కారణముగా చెప్పియుండవచ్చు; కానీ, ఆడినప్పటికీ, యేసు పభువు కుటుంబ భాద్యతల కన్నా ముఖ్యముగా దేవుని రాజ్యము ప్రాధాన్యమని చెప్పెను.

2. యేసు ప్రభువు తనను వెంబడింపబోయేవారికి ఒక దిగ్భ్రాంతిని కలిగించే ప్రకటన చేసెను. అదేమనగా: "ఎవడైనాను నా యొద్దకు వచ్చి తన తండ్రి తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్కచెల్లిండ్రను తన ప్రాణమును సహా

ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు" (లూకా 14:26). మత్తయి కూడా ఇదే మాటను, అంత దిగ్భ్రాంతి కాకపోయినా, ఖండితమైన మాటగా తెలియచేసేను. "ద్వేషించుట" అని లూకా వాడిన మాటకు బదులుగా, "తండ్రినైన తల్లినైనా నాకంటే ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడుకాడు" (మత్తయి 10:37). ఈ రీతిగా చెప్పుట ద్వారా మత్తయి హెబ్రీ భాషలో שָׂנֵא (*śane'*), అను క్రొత్త నిబంధనలో "ద్వేషించుట" అను అర్థమునిచ్చు పదమును ఉపయోగించెను. కొన్ని సందర్భాలలో *śane'* అనగా పగ, ఈర్ష్య, ఒకరిపై విరోధముగా ఉండుట అను అర్థము కాక "తక్కువ ప్రేమ చూపుట" అనే అర్థమునిచ్చును. అందువలన, KJV యొక్క తర్జుమాలో ఆదికాండము 29:31, 33లో రెండు సార్లు యాకోబు లేయాను "ద్వేషించెను" (*śane'*) అని చదవరులకు అనుకూలముగా వాడిరి. 29:30లో యాకోబు లేయాను ప్రేమించెను కాని రాహేలును ఇంకా ఎక్కువగా ప్రేమించెను. కనుక, యేసు చెప్పిన పై ప్రకటనకు—తమ తల్లిదండ్రులు, తోబుట్టువులు, తమ ప్రాణము సైతము కన్నా ఎక్కువ ప్రాధాన్యతను దేవుని సేవించుటకు ఇవ్వవలెనని అర్థము.

3. "ఎవడైనా నన్ను వెంబడింపగోరిన యెడల, తన్ను తాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను, తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దాని పోగొట్టుకొనును; నా నిమిత్తము తన ప్రాణము పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును" (మత్తయి 16:24, 25) అను ఈ మాట యేసు శిష్యులకు మరింత సవాలును విసిరెను. సిలువ అనేది రోమీయులుకానివారికి అనగా బానిసలకు, తిరుగుబాటు చేసే విదేశీయులకు మరియు నీచమైన నేరస్తులను బాధ పెట్టుటకును, మరణ శిక్షను విధించుటకు ఉపయోగించేవారు. ఈ ప్రకటన అపొస్తలులు దేవుని రాజ్యమును గూర్చిన వారి ఆశకు, నిరీక్షణకు పూర్తి వ్యతిరేకముగా ఉండెను. వారు దైవిక ఆశీర్వాదములు, సంపదలు, క్రీస్తునకు కుడిపైపున మరియు ఎడమపైపున సింహాసనముల కొరకు ఎదురుచూచుచుండిరి. సిలువపై శ్రమలు అనుభవించుట అనునది వారి తలంపులలో ఎంతమాత్రము లేని విషయము.

ఈ సత్యమును గ్రహించుట యేసు యొక్క శిష్యులకు చాల కష్టముగా ఉండెను. అనేక సార్లు, వారి అల్ప విశ్వాసము, అవిశ్వాసములను బట్టి సరిచేయవలసి వచ్చెను. కాబట్టి అబ్రాహామునకు తన పిలుపు యొక్క సంపూర్ణ ఉద్దేశమును గుర్తించి, విశ్వాసులకు తండ్రిగా మానవులందరికీ ఆశీర్వాదముగా ఉండుటకు అనేక సంవత్సరములు పట్టుట ఆశ్చర్యపడవలసిన విషయమేమీ కాదు (రోమా. 4:16). ఆదికాండములోని వాక్యభాగాముల ద్వారా, అబ్రాహాము అనేక సంవత్సరములు నడిపించబడుటకు దేవుని స్వరమును, గద్దింపు లేక వాగ్దానమును లేక, ఆయా సమయాలలో ఇవ్వబడిన దైవిక సూచనలను బట్టి విశ్వాసముతో నడుచుట నేర్చుకొనెను అని మనకు తెలియును.

అతని ఆత్మీయ విద్యాభ్యాస విధానము ద్వారా దేవుడు ఎందునిమిత్తము అంత ఓపికతోను, దీర్ఘశాంతముతోను అబ్రాహాము యెడల ఉండెనో మనకు తెలియజేయును. అతడు పరిమితి అయిన దైవ సత్యమును కలిగి, “నక్షత్ర కాంతి”[17] మానవ యుగములో జీవించినట్లు ఉండెను. విశ్వాసమందు అనేక లోపాలు, విధేయత చూపించుటలో ఎంతో అవిధేయత కలిగిన ఈ వ్యక్తి ఎలాగ “విశ్వాసులకు తండ్రి” అవ్వగాలిగాడు? అబ్రాహాము తన విశ్వాసము బలహీనముగా ఉన్నప్పటికీ దేవునిని నమ్మడం మానలేదు. దేవుని చేతిలోనుండి అతడు దూరముకాలేదు, అతనిని దేవుడు తన చేతిలోనుండి పోనియ్యలేదు. తన సొంత ప్రణాళిక కన్నా ఎక్కువగా దేవునిపై ఆదారపడవలసి వచ్చెను–ప్రపంచ చరిత్రలో ఏ విశ్వాసియైన ఇంతకుమించి ఏమియు చెప్పలేరు. చివరి విశ్లేషణలో మనము గ్రహించావలసినది ఏమనగా, అబ్రాహాము దేవుని విడిచిపెట్టలేదు, దేవుడు అబ్రాహామును విడిచిపెట్టలేదు.

ఒక వ్యక్తి ఎన్ని సార్లు జారిపడినాడో అన్నది కాదుకానీ, ఆ వ్యక్తి మరలా తిరిగి లేచి, తన తప్పిదముల ద్వారా నేర్చుకొని దేవునితో నడచుటలో క్రమముగా బలపడుచూ, నమ్మకముగా సాగుట అనునదే ప్రాముఖ్యమైనది. కొందరు తమ తప్పిదముల ద్వారా ఏమీ నేర్చుకొనరు కాని అబ్రాహాము నేర్చుకొనెను. దేవుడు అబ్రాహాముతో ఇస్సాకును బలిగా అర్పించుట అనే అంతిమ పరీక్షను పెట్టినప్పుడు, అబ్రాహాము విశ్వాసవిషయములో వెనుదిరుగక దేవుని పూర్తి స్థాయిలో వెంబడింపగోరెను. అతడును, శారాయు అప్పటికే తమ వయస్సు మళ్లిన శరీరాలకు సంతానోత్పత్తికి కావలసిన బలమును పొందుట అనే ఒక గొప్ప అద్భుతమును చూసిరి, తద్వారా ఇస్సాకును కనిరి. అబ్రాహాము దేవుని వాగ్దానములన్నిటికి ఏకైక వారసుడైన ఇస్సాకును దేవుడు కోరిన రీతిగా బలి ఇచ్చినా, మరలా దేవుడు అతనిని మరణము నుండి తిరిగి బ్రతికించును అనే విశ్వాసమును కలిగియుండెను (హెబ్రీ 11:17–19). ఇటువంటి విశ్వాసము అబ్రాహామునకు ఒక రాత్రిలోనే ఎలాగైతే కలిగినది కాదో, నేటి క్రైస్తవులకు కూడా అంతే. ఒకడు ఎలాగ తన ప్రయాణమును ప్రారంభించెనో లేక అన్ని సార్లు తప్పటడుగులు వేసెనో కాదుగాని, ఎలాగు దానిని ముగించేనో అన్నదే ప్రాముఖ్యమైనది (2 తిమో. 4:5–8).

*దేవుడు తన విశ్వాసులను పరీక్షింపబడుటకు లేక శోధింపబడుటకు అనుమతించునో, వారు దేవుని వాగ్దానముల పైనే దృష్టి కలిగియుండాలి కాని శోధనలకు గల కారణములపై కాదు* (22:3–5). అనేక సమయాలలో దేవుడు తన ప్రజలు శ్రమలకుగల కారణము తెలుసుకోనేవారుగా కాక వాటిని సహించేవారిగా ఉండాలని ఆశిస్తాడు. ఈ రచయిత ఎందునిమిత్తము అబ్రాహాము తన కుమారుని బలి ఇవవలెనో ఎటువంటి దైవిక కారణమును బయలుపరచలేదు; అబ్రాహామునకు కుడా దీనిని గూర్చి దేవుని యెద్ద నుండి ఏమియు

తెలియజేయబడలేదు. ఈ సందర్భము సోదోమ గోమొర్రాల నాశనమునకు విరుద్ధముగా ఉండును. అబ్రాహాము ఆ పట్టణముల నాశానమును గూర్చి దేవుని ప్రశ్నించినపుడు, దేవుడు పలుమార్లు, తాను అన్యాయముగా ప్రవర్తించననియు, భక్తిహీనులతో పాటు నీతిమంతులను కూడా లయపరుచువాడను కాననియు తెలియజేసెను (18:22–23).

సర్వమును సృష్టించిన దేవుడు మన ప్రశ్నలకు జవాబు ఇవ్వనక్కరలేదు. సర్వాంతర్యామి ఆయిన దేవుడు, ఈ బలహీన, పాపియైన మానవునికి బదులివ్వనక్కరలేదు. అయినను, కొన్ని గొప్ప కష్ట, పరీక్షల సమయాలలో తన ఆజ్ఞలకు కారణములను తెలియజేసెను. ఉదాహరణకు, దేవుడు నోవాహుతో ప్రజలందరూ తమ్మును తాము దుష్టతనమునకును, హింసకును అప్పగించుకొనిరి, గనుక ఈ లోకమంతటిని గొప్ప జలప్రళయము ద్వారా నాశనం చేయబోతున్నాననే వివరణ ఇచ్చెను. దేవుడు నీతిమంతుడైన వానిని ఒక ఓడ కట్టమని, అతడును అతని కుటుంబమును రాబోయే ఉగ్రత నుండి తప్పింపబడుదురని తెలియజేసెను (6:8–22). ఇదేరీతిగా, దేవుడు మోషేకు, అతని ద్వారా ఇశ్రాయేలీ యులకును, తాను ఐగుప్తీయుల మీదికి పంపబోయే తెగుళ్లను గూర్చియు, తద్వారా ఫరో దేవుని ప్రజలను పంపివేయును అని తెలియజేసెను (నిర్గమ.6:1–9; 7:14–12:41). చివరి తెగులు అనగా జ్యేష్ఠ సంతానము యొక్క మరణము ఆ ప్రాంతమంతయు వ్యాపించును, కనుక విశ్వసించు ప్రతీ ఇంటివారు ఒక్కొక్క గొర్రెపిల్లను వధించి, దాని రక్తమును వారి ఇంటి ద్వారములపైనను, కిటికీలపైనను పూయవలెను. అంతట వధింపబడిన బలిపశువును వండుకొని తిని, ప్రయాణమునకు సిద్ధపడవలెను, చివరిగా, వారు తెల్లవారు వరకు అనగా, మరనదూత వారిని దాటిపోవు వరకు ఇండ్లలోనే ఉండవలెను.

ఈ విషయాలన్నీ ఇశ్రాయేలీయులకు వివరించవలసిన అవసరం ఉన్నది, ఎందుకనగా, వారు నాలుగు వందల సంవత్సరాల తరువాత అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల దేవుని గూర్చి అతి తక్కువ జ్ఞాపకము కలిగియుండిరి. ఇందును బట్టి, ఒకే నిజమైన దేవుని ఆరధించుటలో హెబ్రీయుల ఆత్మీయ స్థితి క్షీణించిపోయినది, ఇందువలననే వారు విగ్రహారాధనకును, ఐగుప్తు దేవతలను ఆరాధించుటకును మొదలుపెట్టిరి (యెహో. 24:14). ఇందునుబట్టి, దేవుడు తన ప్రజలయందు అద్భుతములు చేయుట ద్వారా, ఫరో యొక్క బారినుండి విడిపించి, కనాను దేశములోనికి నడిపించగలడు అను విశ్వాసమును పుట్టించెను. ఈ రీతిగా దేవుడైన యెహోవా అనేక శతాబ్దాలకు ముందు వారి పితరులకు ఇచ్చిన వాగ్దానమును నెరవేర్చగోరెను.

అబ్రాహాము దశాబ్దాలుగా దేవునితో ఏర్పరచుకొనిన అనుబంధమును బట్టి, దేవుని యొద్ద నుండి ఎటువంటి వివరణను కోరలేదు. అతడు దేవుని యొక్క

సమృద్ధియైన ఆశీర్వాదములను, దయను, క్రుపను చూసెను; మరియు ఈ భూమిపై ఉన్న ప్రతీ కుటుంబము తన సంతానము (ఇస్సాకు) ద్వారా దీవించబడునని అతడు నమ్మెను (17:19, 21; 18:9–14; 21:12). దేవుని యొక్క దైవికమైన వాగ్దానమందు అతడు కలిగిన నమ్మికను బట్టి ఏమాత్రము వెనుదీయకుండా. ఇస్సాకును బలిపీఠంపై బలిఅర్పణ చేయుటకు సిద్దపడెను (రోమా. 4:16, 20,21). ఒక గొప్ప విషయమేమనగా, అబ్రాహాము దేవునిపై ఎటువంటి ద్వేషము లేకుండా త ప్రియమైన కుమారుని బలి ఇవ్వగోరెను; అతడు దేవునికి ఒక ఆరాధనగా ఇట్లు చేయగోరెను (22:5).[18] అబ్రాహాము యొక్క మనస్సులో, దేవుని వాగ్దానము నిశ్చయమైనది అనియు, మృతులలో నుండి దేవుడు ఇస్సాకును తిరిగి లేపగలడని నమ్మెను.

ఇదేరీతిగా, అపొస్తలుల మృతులలోనుండి పునరుత్థానుడైన యేసు క్రీస్తు అపొస్తలుల సువార్తలలో పునాదిగా కలిగియుండిరి (అపొ. 13:32, 33), మరియు అది నిజమైన విశ్వాసులకు నిత్యజీవమునకు రుజువాయెను (అపొ. 13:48). ఇందునుబట్టే, ప్రారంభ క్రైస్తవ హతసాక్షులు దేవునిని ఎటువంటి వివరణ అడుగలేదు; బదులుగా, రోమీయుల మైదానాలలో పాటలు పాడుతూ, ఆరాధిస్తూ హతసాక్షులైరి. అపొస్తలుడైన పౌలు చెప్పినట్లు, మరణము వారి అంతము కాదు, "బ్రతుకుట క్రీస్తు కొరకు, చావైతే లాభమె" (ఫిలిప్పి. 1:21). యేసు ప్రభువు ఎలాగైతే మరణమును జయించి పరలోకమునకు ఆరోహణమాయెనో, అదేరీతిగా, విశ్వాసముతో, ఆయన ద్వారా, అయన వాగ్దానము ద్వారా ఒక మహిమగల పునరుద్ధానములో పాలుపొందబోతున్నామని, వారికి తెలియును (1 థెస్స. 4:13–18; 1 యోహాను 2:25; 3:1–3). ఇటువంటి విశ్వాసమే, "లోకమును" జయించిన మన "విజయము" (1 యోహాను 5:4, 5).

*పరీక్షా సమయాలలో, విశ్వాసులు దేవుని ఏర్పాటు కొరకు ఎదురుచూడవలెను* (22:6–14). ఈ వాక్యభాగాములో పరీక్ష యొక్క ప్రాముక్యతను తెలిపే రెండు వివరణలు వ్రాయబడెను. మొదటిగా, ఇస్సాకు అగ్నిని, కట్టెలను చూచినపుడు తన తండ్రితో, "... బలి అర్పించుటకు గొర్రెపిల్ల ఎక్కడ అని అడిగెను" దానికి జవాబుగా అబ్రాహాము, "దేవుడే గొర్రెపిల్లను సిద్ధపరచును" అని చెప్పెను (22:7, 8). వృద్ధాప్యమందున్న అబ్రాహాము, దేవుని ప్రణాళికపై నమ్మికయుంచుట కన్నా మరి ఏ గొప్ప మార్గమును కోరుకోనలేదు. అతడు "విశ్వాసమును అవలంభించ వలసినవానిగా" ఆయెను (గలతీ. 3:23); అబ్రాహాము దేవునికి చెందిన మనిషిగా ఉండాలనుకుంటే ఇస్సాకును బలిగా అర్పించుట అను దానికి సంపూర్ణ విధేయతను చూపించవలెను.

నేను పిల్లవానిగా ఉన్నపుడు, "ఫన్ హౌస్"కు వెళ్లడమంటే చాల ఇష్టపడేవాడిని. అది ఎంతో వినోదంగా చిట్టడివిలా అనేక దార్లు కలిగి ఉండేది. ఆ దారులన్నీ అనేక దిశలకు, చిట్టచివరికి ఎక్కడికో చేర్చును; ఒకే సరైన మార్గము

బయటకు చేర్చును. ఆ చిట్టడివిలో సరైన దారి తెలియక ఎన్నో తప్పుడు దారులలోకి వెళ్తూ, బయట పడే మార్గం కోసం పడే వెతుకులాట కొంత చికాకుగాను, కొంత ఆనందాన్ని ఇస్తుంది. అబ్రాహాము కూడా తన జీవితంలో ఎన్నో తప్పుడు అడుగులు వేశాడు; అవి అతనికి ఆనందం కన్నా విసుగునే పుట్టించెను. దేవుని యెదుట తన అవిధేయతను హేతుబద్ధముగా కనపరిచే ప్రయత్నం చేసినపుడల్లా పరిస్థితి కష్టతరమాయెను. అబ్రాహాము ఈ అంతిమ పరీక్షను ఎదుర్కోవలసి వచ్చినపుడు, దేవుడు సిద్ధపరచిన దాని కన్నా ఇంకా గొప్ప ప్రణాళికను గూర్చి ఆలోచించి ఉండవచ్చు. “ఒకవేళ నా కుమారుని నేను చంపితే, రాబోయే భావితరాలకు అనగా భూమిపై ఉన్న కుటుంబాలన్నిటికి కలగబోయే ఆశీర్వాదమును గూర్చిన నిరీక్షణ, కలలు అంతటితో అంతమైపోవునెమో?” బహుశా అతడు, “దేవుడు నాకు భౌతికంగాను, ఆత్మీయంగాను ఎంతో దీవించుటలోను, వాగ్దాన పుత్రునిగా ఇస్సాకునిచ్చుటలో చాలా మంచివాడుగా ఉన్నాడు, కనుక అయన ఇచ్చిన ఈ ఆజ్ఞకు అవిధేయుడనై ఎలా ఆయన ఆలోచనను విఫలం చేయుదును? అని ఉద్దేశ్యం కలిగి ఉండవచ్చు.”

ఖచ్చితముగా ఈ సమయం అబ్రాహాము జీవితములో ఒక సరైన నిర్ణయం తీసుకొనే సమయం. ఎటువంటి మానవ తర్కము ఈ ఆందోళనను పరిష్కారించలేదు. ఒకవైపు నుండి దేవునికి విధేయత చూపినా తప్పే, లేక అవిధేయత చూపినా తప్పే అనే పరిస్థితి కనబడుతుంది. ఈ నిర్ణయ సమయములో, అబ్రాహాము విశ్వాసము అనే ద్వారము ద్వారా అడుగు పెట్టెను. తలుపు వెనుక ఎంటువంటి పరిస్థితి ఉందో తెలియకపోయినను, మంచివాడు, న్యాయవంతుడైన దేవుడు తన కొరకు ఎదురుచుస్తున్నాడని అతడు యెరిగియున్నాడు. నిజముగా, అతని విశ్వాసము దేవుని యందు నమ్మికయే.

అబ్రాహాము యొక్క నమ్మిక యెహోవాయే నిజమైన దేవుడని కాదు గాని, “తనను వెదుకువారికి ఫలము దయచేయువాడు” అని నమ్మెను (హెబ్రీ. 11:6). అనేక సంవత్సరాలు దేవునితో నడిచిన అబ్రాహాము, ఆయనను గూర్చి బాగుగా ఎరిగినవాడు. అతడు దేవునిని “నేను నా కుమారుని చంపినను. దేవుడు అతనిని మరణము నుండి బ్రతికించి తన వాగ్దానమును నేరవేర్చును (హెబ్రీ. 11:19 చూడండి)” అని చెప్పగలిగినంతగా నమ్మెను.

బైబిలులో అంతవరకు తెలియచేయబడని ఆ సమయములో అబ్రాహాము శరీర పునరుత్థానమును గూర్చి ఎటువంటి అవగాహన కలిగియుండెనో మనకు తెలియదు. ఆ ప్రాచీన కాలపు ప్రజలకు గల మరణము తరువాత ఉండే బ్రతుకును గూర్చిన నమ్మిక మనకు తెలియదు. అందును బట్టి ఆ దినములలో తమ ప్రియమైన వారు మరణించినపుడు వారికి తరువాతి జీవితములో అవసరమయ్యే వస్తువులను కూడా సమాధిలో ఉంచేవారు. ఒకరీతిగా, అబ్రాహాము; మొదటిగా, మృతతుల్యమైన శారా గర్భమునుండి ఇస్సాకును మృతులలోనుండి తిరిగి లేచిన

వానిగానే చూచెను; అందునుబట్టి, రెండవసారి మోరియా పర్వతముపై బలిపీఠంనుండి మరలా దేవుడు ఇస్సాకును లేపునని అబ్రాహాము నమ్మెను.

ఈ విశ్వాసముతో, అబ్రాహాము దేవుడు తెలియజేసిన రీతిగా కత్తిని ఎత్తెను– కాని, "దేవుని దూత" అతనిని ఆపెను (22:11). అబ్రాహాము దేవుని యొక్క వాగ్దానముల మీద, దేవుడు అనుగ్రహించు ఏర్పాటు యందును నమ్మిక యుంచెను గనుక ఈ పరిస్థితి గుండా వెళ్లగలిగెను. ఎప్పుడైతే తన చెయ్యి బలి ఇవ్వకుండా ఆపబడినదో, ఇస్సాకునకు బదులుగా దేవుడు మరొకటి సిద్ధపరచెనని అబ్రాహాము గ్రహించెను. అతడు పొదలలో చిక్కుకొన్న ఒక "పొట్టేలును" (మగ గొర్రె) చూచెను (22:13). కృతజ్ఞతాపూర్వకముగా ఆ స్థలమునకు "యెహోవా సిద్ధపరచును" అని పేరు పెట్టెను. మోషే "యెహోవా పర్వతము మీద చుచుకొనును" (22:14) అని నేటి వరకు చెప్పబడును అని వ్రాసెను.

దేవుడు, అబ్రాహాము, ఇసాకు, మరియు పొట్టేలులతో కూడిన ఈ సంఘటన, దేవుడు మానవులపై ఉన్న తన గొప్ప ప్రేమతో, యేసు క్రీస్తు ద్వారా గొల్గోత కొండపై చేసిన కార్యమునకు సాద్రుశ్యముగా[19] ఉన్నది (యోహాను 3:16). ఈ పోలిక అర్థంచేసుకోవాలంటే, సూటు కుట్టుటకు ఒక నమూన ఎలాంటిదో ఒక ఛాయ నిజరూపమునకు అలాంటిదని మనము గుర్తించాలి. ఒక నమూనా అది తయారు చేయబడిన జోడుతో సంబంధం కలిగియుండును. కొన్ని సహజమైన పోలికలు కలిగియుండును. అదేరీతిగా, అవి రెండూ రెండు రకాల మూలవస్తువులతో చేయబడుటచే అవి అసహజమైనవి. ఈ తరహా సరైన కూర్పులేనిది. అది కేవలము చిన్న చిన్న ముక్కల సేకరణయై యుండి ఒక జోడీ యొక్క అసంపూర్ణ చూపును. ఒక సూటు, పేపరుతో చేయబడిన దాని కన్నా, ఎంతో మన్నిక, ఖరీదైనదిగా ఉండునట్లు మంచి బట్ట నుండి తీయబడి ఒక నిపుణతగల పనివాని యొక్క పనిని చూపును. ఈ లక్షణములను గూర్చిన అవగాహనతో ఛాయా/నిజరూపమునకు గల సంబంధమును ఇస్సాకును గూర్చిన బైబిల్ భాగాలను చూచెదము.

మొదటి పోలిక యేసుక్రీస్తు, ఇస్సాకు యొక్క పుట్టుకలను గూర్చినది. ఇస్సాకు యొక్క జననం అబ్రాహాము మరియు శారాల వృద్ధ శరీరములను బలపరిచెను (రోమా. 4:18, 19). ఈ రెండిటికి మధ్య ప్రధానమైన తేడా ఏమనగా, పరిశుద్ధాత్మ వలన కన్యకయైన మరియ గర్భవతియైనది, కనుక యేసుకు శారీరకమైన తండ్రి లేడు (మత్తయి 1:18, 25).

రెండవ పోలిక ఏమనగా, ఇస్సాకునకు బదులుగా, అతడు చనిపోకుండా ఉండు నిమిత్తము దేవుడు ఒక పొట్టేలును (మగ గొర్రె) సిద్ధపరిచెను, అందును బట్టి ఇస్సాకు తన జీవితమును కొనసాగించెను. దేవుడు చావునకు అర్హులైన పాపులకు (రోమా. 3:23–25; 1 యోహాను 2:1,2) బదులుగా ప్రాయశ్చిత్త బలిగా యేసుక్రీస్తును ("దేవుని గొర్రెపిల్ల"; యెష. 53:7; యోహాను 1:29) అనుగ్రహించెను. దేవుని కృప వలన, ఈ బలి నుండి లాభమును పొందాలని

నిర్ణయించుకొనువారు ఆయన కుమారునిలో ఉన్ననిత్యజీవమును అనుభవించగలరు (1 యోహాను 5:11).

ఛాయా/నిజరూపమునకు మధ్య ఉన్న అనుబంధం యొక్క మూడవ విషయం విశేషమైనది. అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకునకు బదులుగా ఒక పొట్టేలును బలిపీఠంపై పెట్టి బలి అర్పించెను, కాని దేవుడు ఒక మహోన్నతమైన కార్యమును చేసెను: అయన తన్ను తాను శరీరములో బంధించుకొని యేసు వ్యక్తిత్వంలో ఈ భూమి మీదికి వచ్చెను (యోహాను 1:14, 18; 14:8–11). దేవుడు మనుష్యుల మధ్యనే ఎటువంటిపాపము లేకుండా జీవించి, పాపులైన మానవుల స్థానములో సిలువ అనే బలిపీఠంపై బలి ఆయెను (ఎఫెసీ. 2:16; కొలొస్సి. 1:19, 20; హెబ్రీ. 13:12; 1 పేతురు 2:24). నిజముగా, దేవడు సమాదానపరిచే అనుభవము ద్వారా "క్రీస్తు నందు ఉన్నందున" సిలువ మరణము అనేది దేవుని యొక్క జీవితములో ఒక భాగమై ఉన్నది (2 కొరింథీ. 5:19, 21). సిలువ "ఈ లోకమునకు" పతనమైన మానవాళిపై (యోహాను 3:16; 1యోహాను 3:1) మహోన్నతమైన (ఎఫెసీ 1:18–20) సృష్టికర్త యొక్క ప్రేమను వాస్తవికముగా ప్రదర్శించుచున్నది.

---

## సూచనలు

[1]G. Gerleman, "נסה," in *Theological Lexicon of the Old Testament*, trans. Mark E. Biddle, ed. Ernst Jenni and Claus Westermann (Peabody, Mass.: Hendrickson Publishers, 1997), 2:741–42. [2]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1962), 402. [3]ఇది క్రొత్తనిబంధనలో *monogenēs* నకు సరైన అర్థము. (Walter Bauer, *A Greek–English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick William Danker [Chicago: University of Chicago Press, 2000], 658.) యేసును సూచించుటకు మంచి గ్రీకు పద అనువాదము కొరకు, చూడండి యోహాను 1:14, 18; 3:16, 18; 1 యోహాను 4:9 (NIV; NRSV). [4]మందిరపు కొండతో ఇస్సాకు అర్పణ యొక్క అనుబంధం కొరకు, చూడండి Josephus *Antiquities* 7.13.4; *Jubilees* 18.13. [5]G. Lloyd Carr, "עֹלָה," in *TWOT*, 2:666–68. [6]*Genesis Rabbah* 56.3. [7]బహుశా, ఇది ఒక మండే మంట లేదా వెలిగే నిప్పు. [8]క్రింది వాటితో సరిపోల్చండి: "యాకోబూ, యాకోబూ" (46:2), "మోషే, మోషే!" (నిర్గమ. 3:4), "సమూయేలూ!, సమూయేలూ!" (1 సమూ. 3:10), మరియు "సౌలా, సౌలా" (అపొ. 9:4). [9]22:2 వివరణలో ఉన్నట్టుగా, *yachid* అనగా ఇస్సాకు అబ్రాహాము యొక్క "ఏకైక కుమారుడు" అని అర్థము. [10]మనుష్యుని యొక్క దుర్మార్గము వలన దేవుని యొక్క హృదయము విరిగి మరియు శోకించి, అది జలప్రలయము అను తీర్పునకు దారితీసింది 6:5, 6 చూడండి.

[11]"type" అను పదము NASBలో παραβολή (*parabolē*) నుండి అనువదించబడినది, ఇది తరచుగా "ఉపమానము" అని అనువదించబడినది. NIVలో దీని అలంకార స్వభావం "figuratively speaking" అను మాట ద్వారా తెలుపబడినది. [12]24:60లో రిబ్కా యొక్క కుటుంబము ఇదే వరమును ఆమెపై ఉచ్చరించెను. [13]Edwin C. Hostetter, "Bethuel (Person)," in *The Anchor Bible Dictionary*, ed. David Noel Freedman (New York: Doubleday, 1992), 1:715. [14]Allen C. Myers, "Concubine," in *The International Standard Bible Encyclopedia*, ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 1:758. [15]Kenneth A. Mathews, *Genesis 11:27–50:26*, The New American Commentary, vol. 1B (Nashville: Broadman & Holman Publishers, 2005), 310. [16]హెబ్రీ పదము נָסָה (*nasah*), మరియు గ్రీకు సంమంతర పదము πειράζω (*peirazō*). [17]వ్యాఖ్యానము చేయువారు ఆరంభము నుండి పితరుల యుగమును "నక్షత్ర వెలుగు యుగమని," మోషే కాలమును "చంద్ర వెలుగు యుగమని," మరియు క్రైస్తవ కాలమును "సందెచీకటి యుగమని" మాట్లాడేవారు. (Alexander Campbell, "The Jewish Age–No. XIV: The Ministry of John," in *The Christian Baptist 7* [3 May 1830]: 222.) [18]ఆరాధన అంటే ఒకని అనుబూతి ఎలా ఉంది అనే విషయం కాదు; వ్యక్తిగత భావాలకు సంబంధం లేకుండా, అది ఒక వ్యక్తి దేవుని కీర్తించుటకు మరియు గౌరవించుటకు తీసుకొనే నిర్ణయం. (యోబు 1:20, 21 చూడండి). [19]παραβολή (*parabolē*, "ఉపమానము")ను అనువదించుటకు హెబ్రీ 9:9; 11:19లో NASB "symbol" మరియు "type" అను పదములను ఉపయోగిస్తుంది. (Bauer, 759. చూడండి.)